ప్రజల చేతిలో
www.ayudamdaily.com
ఆయుధం
The Common People's Voice
గురువారం | ఆగస్టు 27, 2026 | సంపుటి : 7 | సంచిక : 76 | పేజీలు : 2

నేపాల్‌లో ప్రకృతి విలయం
- భూకంపం, భారీ కొండచరియలు..

2 లో

కాంగ్రెస్‌ను వీడేది లేదు

మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

- ప్రజాభవన్‌లో భట్టి, ఉత్తమ్‌తో కొండా మురళి భేటీ
- తాజా పరిణామాలపై చర్చించినట్లు సమాచారం

హైదరాబాద్, ఆయుధం: తాము కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో వీడేది లేదని కాంగ్రెస్ నేత, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి స్పష్టం చేశారు. తమ కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌లతో కొండా మురళి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమావేశం అయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకపై తమకు విశ్వాసం ఉందన్న కొండా మురళి కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడనని కొండా మురళి తెలిపారు.

సుస్మిత ప్లాన్-బి ఏమిటో తెలియదు

ప్రజా భవన్‌లో జరిగిన భేటీలో కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించలేదని తెలిపారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఆమె ప్లాన్‌ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసిందని, ప్లాన్‌బి ఏమిటో తనకు తెలియదన్నారు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారని, నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారని గుర్తు చేశారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడనని వెల్లడించారు.

అందుకోసమే వచ్చాను

ఈ సమావేశంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన నియోజకవర్గ బిల్లుల కోసమే భట్టి విక్రమార్కని కలిశానని తెలిపారు. అప్పటికే ప్రజాభవన్‌లో కొండా మురళి ఉన్నారని పేర్కొన్నారు. మరోవైపు ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్కతో కొండా మురళి, రాజగోపాల్‌రెడ్డి సమావేశమైన సమయంలోనే ప్రజాభవన్‌కు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా భేటీలో పాల్గొన్నారు. తరువాత సమావేశం నుంచి కొండా మురళి అర్ధంతరంగా వెళ్లిపోయారు.

"ఇవాల్టికి వరంగల్ కూడా పోలేదు. కాంగ్రెస్‌ను వీడేది లేదు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే నాకు అభిమానం. సుస్మిత నా బిడ్డ. నాకు ఉన్నది ఒక్కతే బిడ్డ. భట్టితో యోగ క్షేమాలు మాట్లాడుకున్నాం. వివాదానికి నాకు సంబంధం లేదు. వివాదం నా బిడ్డది. వివాదంపై నేను మాట్లాడను. నా బిడ్డ ప్లాన్ ఏ లో మాట్లాడింది. ప్లాన్ బి లో ఏముంది అనేది నాకు తెలియదు. సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు"

– కొండా మురళి, కాంగ్రెస్ నేత

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం

- సాగర్ కుడి కాలువలో నిండుగా నీళ్లు
- కేఆర్ఎంబీ అంటే లెక్క లేదు..
- త్రిసభ్య కమిటీ అంటే విలువ లేదు..
- మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

హైదరాబాద్, ఆయుధం: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి ఏపీ వైపు నిండుగా పారుతున్న ఈ కుడి కాలువ నీళ్లే సాక్ష్యం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు పేర్కొన్నారు. తెలంగాణ నీటిపారుదల శాఖ నిర్వహణలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పై జల వివాదానికి ఏపీ ఇరిగేషన్ అధికారులు మరోసారి తెర తీశారు. ఏపీ ఇరిగేషన్ అధికారులు కేఆర్ఎంబీ అనుమతి లేకుండానే అక్రమంగా కుడి కాలువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో పోటీగా తెలంగాణ ఇరిగేషన్ అధికారులు ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, దీనిపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. ఏపీ ప్రభుత్వం, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు ''కేఆర్ఎంబీ అంటే లెక్క లేదు.. త్రిసభ్య కమిటీ అంటే విలువ లేదు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఏపీకి పట్టింపు లేదు. చేతగాని సీఎం ఉంటే ఒక రాష్ట్రం ఎలా నష్టపోతుందో కృష్ణా జలాల విషయంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై మరోసారి ఏపీ అధికారులు దౌర్జన్యానికి దిగడం సిగ్గు చేటు. తెలంగాణ నీటిపారుదల శాఖ నిర్వహణలో ఉన్న సాగర్ డ్యామ్ నుంచి కేఆర్ఎంబీ అనుమతులు లేకుండానే ఏపీ వైపు కుడి కాలువకు నీటిని విడుదల చేసుకోవడం దౌర్జన్యం కాదా? ఏపీ 47 టీఎంసీల నీటిని కోరింది. దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన త్రిసభ్య కమిటీ సమావేశమే వాయిదా పడింది. నీటి కేటాయింపులపై ఎలాంటి నిర్ణయం రాకముందే ఏపీ అధికారులు నీటిని తరలించడం ఏమిటి? కేఆర్ఎంబీ అనుమతులు లేకుండా నీటిని తీసుకెళ్లేంత ధైర్యం ఏపీ అధికారులకు ఎలా వచ్చింది? త్రిసభ్య కమిటీ నిర్ణయం కోసం కూడా వేచి చూడకుండా నీటిని తరలించే పరిస్థితి ఎందుకు వచ్చింది? అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ ఎందుకు మౌనంగా ఉంటోంది? అసలు ఇంత జరుగుతుంటే తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? ఒకవైపు శ్రీశైలం నుంచి వెలిగొండ టన్నెల్ ద్వారా 11 టీఎంసీల నీటిని తరలించారు. ఇప్పుడు నాగార్జునసాగర్ కుడి కాల్వ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నీటిని తరలిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న సమయంలో ఇలా ఇష్టారీతిన నీటిని తరలించడం దుర్మార్గం. ఇప్పటికే గత రెండేళ్లుగా కృష్ణా జలాల్లో తాత్కాలికవాటాను సైతం వినియోగించుకోలేక మన నీళ్లను ఏపీకి ధారాదత్తం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేనంత తక్కువ నీటి వినియోగం చేసి తెలంగాణకు తీరని ద్రోహం చేశారు. ఈ ఏడాది కూడా అదే తీరుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను కాపాడాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ఏపీ నీటి తరలింపును అడ్డుకోకుండా చోద్యం (మిగతా 2 లో..)

గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం

- రూ.4.46 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధికి రూ.3.11 కోట్లు
- రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క

ములుగు, ఆయుధం: గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో 4 కోట్ల 46 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తాడ్వాయి వ్యవసాయ మార్కెట్ యార్డులో 83 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సీఆర్ఆర్-ప్లెయిన్ 2025-26 నిధులతో ఏటూరునాగారం మండలం శివాపూర్ గ్రామంలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు, సీసీ డ్రైన్లను ప్రారంభించారు. శివాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోగుపల్లిలో 55 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నిధులు 2 కోట్ల 28 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు (మిగతా 2 లో..)

ప్రతిఒక్కరూ ఐక్యంగా జీవించాలి

- మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ

వరంగల్, ఆయుధం:

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఉర్సు దర్గా, పోచంమైదాన్ ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు కీర్ పంపిణీ చేశారు. అలాగే ఉర్సు దర్గాకు వచ్చే భక్తులకు కొరకు నిర్మించిన విశ్రాంతి గదులను మంత్రి సురేఖ ప్రారంభించారు. ఈ

సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, ప్రేమ, కరుణ, సోదరభావం, మానవతా విలువలను బోధించారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, కులమత సామరస్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యంగా జీవించడమే ప్రవక్త మహమ్మద్ బోధనల సారాంశమని మంత్రి పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రజలందరిలో ప్రేమ, సోదరభావం, మానవతా దృక్పథాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

అభివృద్ధి పథంలో స్టేషన్ ఘనపూర్

- ఉమ్మడి జిల్లాలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అత్యధిక నిధులు
- రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో అభివృద్ధి పనులు
- రెండు, మూడు రోజుల్లో నవాబ్ పేట రిజర్వాయర్ నుండి సాగు విడుదల చేస్తాం
- అత్యున్నత భద్రతా ప్రమాణాలతో డిజిటల్ రేషన్ కార్డుల జారీ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, ఆయుధం: ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజా స్వామ్యం పరిరక్షించబడుతుందని, పేద ప్రజలకు సంక్షేమం, అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాల ఘనపూర్ మండలం చీటూరు గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. గ్రామంలో రూ.45లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, 45లక్షలతో నిర్మించిన తుర్కపల్లి సిసి రోడ్డును ప్రారంభించారు. 10లక్షలతో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాలలో రూ.34.80లక్షల తో నిర్మించనున్న అదనపు తరగతి

గదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో రఘునాథపల్లి మండలానికి సంబందించిన కొత్త డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... చీటూరు గ్రామానికి ఈ రెండున్నర ఏళ్ల కాలంలోనే 2కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసానని తెలిపారు. మొదటి సారి చీటూరు గ్రామానికి ఎమ్మెల్యే గా ఎన్నికైయ్యానని అన్నారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పని తీరు ఎలా ఉంది... ప్రస్తుతం ఎమ్మెల్యేగా నా పనితీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. గత ఎమ్మెల్యే చీటూరు గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అయినా ఇచ్చాడా అని అడిగాడు... కానీ నేను 21ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశానని తెలిపారు. రెండో విడతలో మరో 20ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చీటూరు గ్రామ ప్రధాన రహదారి నిర్మాణంతో పాటు కోడూరు నుండి చీటూరు వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి గారిని అడిగి ప్రత్యేకంగా మంజూరు చేయిస్తానని వెల్లడించారు. ఈ పనులన్నింటిని 6నెలలలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

రైతులు సహకరిస్తే కాలువ నిర్మాణం చేసి చీటూరు గ్రామానికి గోదావరి జలాలు తీసుకువచ్చి చెరువును నింపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తున్నానని (మిగతా 2 లో..)

సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్..

- అప్రమత్తంగా ఉండాలి : సీపీ సజ్జనర్

హైదరాబాద్, ఆయుధం: నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. (వివరాలు 2 లో..)

సమస్యలు పరిష్కరించాలి..

- లేకుంటే సమ్మె తప్పదు
- సింగరేణి జీఎంకు మైనింగ్ సిబ్బంది వినతి...

భూపాలపల్లి, ఆయుధం: సింగరేణి మైనింగ్ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి సింగరేణి జీఎంకు వినతిపత్రం అందజేశారు. కోల్ ఇండియా తరహాలో పదోన్నతులు కల్పించాలని, 2016, 2017 జేఎంఈటీ బ్యాచ్‌లకు చెందిన అర్హులైన ఉద్యోగులకు గత తేదీ నుంచి పదోన్నతులు మంజూరు చేయాలని కోరారు. వైద్యపరంగా అనర్హులైన మైనింగ్ సిబ్బందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని, ఉన్నత సాంకేతిక విద్య అభ్యసించేందుకు ఎన్ఓసీ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాహ్య అండర్ మేనేజర్ల నియామక నోటిఫికేషన్‌ను రద్దు చేసి అంతర్గత అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వాలని, 2024 జేఎంఈటీ బ్యాచ్‌లకు అనుకూలంగా క్యాడర్ స్కీమ్‌లో సడలింపులు కల్పించాలని కోరారు. యాజమాన్యం తమ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపకపోతే సమ్మెకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్‌కుమార్, సంపత్‌రెడ్డి, సదయ్య, సంపత్, ఆసిఫ్ పాషా, వెంకటస్వామి, రఘుపతిరెడ్డి, శ్రీకాంత్, నరేష్, ఏడుకొండలు, రమేష్, ప్రసన్నతో పాటు భూపాలపల్లి మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వమే పెద్ద కబ్జాకోరు

- సెక్షన్ 22ఏ జాబితా రద్దు చేయకుంటే.. ఢిల్లీ తరహా జెన్‌జీ ఉద్యమం తప్పదు..
- హరీశ్‌రావు హెచ్చరిక

హైదరాబాద్, ఆయుధం: కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టాబెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేపీహెచ్‌బీలో ఒక్క గజమైనా అమ్మినామా అని ప్రశ్నించారు. కానీ అదే కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లలో లక్ష ఎకరాల అసైన్డ్ భూములను అమ్మిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్ఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు అమ్ముతున్నారు.. అసైన్డ్ భూములను లాక్కుంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు భూములు అమ్ముకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ముడికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టబెట్టారని విమర్శించారు. ప్రజల భూములేమో నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి వెళ్తోందని ధ్వజమెత్తారు. లక్ష ఎకరాల అసైన్డ్ భూములు అమ్మింది ఈ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ (మిగతా 2 లో..)

గ్రామాల అభివృద్ధికే ప్రజాప్రభుత్వ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి..)

అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణంతోపాటు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి..)

చూస్తున్నారు. కేఆర్ఎంబీని లెక్కచేయకుండా, త్రిసభ్య కమిటీని పట్టించుకోకుండా ఏపీ వ్యవహరిస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ మౌనం తెలంగాణ తాగు, సాగునీటి ప్రయోజనాలకు శాపంగా మారుతోంది. ఇదే వైఖరిని కొనసాగిస్తే తెలంగాణ ప్రజల ముందు చరిత్రహీనుడిగా మిగిలిపోతావు.. తెలంగాణకు దక్కాల్సిన ప్రతి చుక్క నీటినీ కాపాడాలి. తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తున్న ఏపీ నీటి తరలింపును అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కిషన్ రెడ్డి.. కేంద్ర మంత్రిగా తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత మీపై లేదా? ఏపీ నీటి అక్రమ తరలింపు విషయంలో KRMB పై ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణ నీటి హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.

అభివృద్ధి పథంలో స్టేషన్ ఘనపూర్

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నప్పటికి అధికారం కోల్పోయామనే అక్కసుతో బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్ముతోందని ఆరోపించారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

అత్యంత భద్రతా ప్రమాణాలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిజిటల్ రేషన్ కార్డులను పంపిణి చేస్తుందని తెలిపారు. రానున్న రోజులలో ఈ డిజిటల్ రేషన్ కార్డు గుర్తింపు కార్డుల పని చేయనుందని వెల్లడించారు. ఈ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుండైనా మన రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల గణేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గుడి వంశీధర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ శివ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ మనోహర్, వివిధ గ్రామాల సర్పంచులు, తహసీల్దార్, ఎంపిడివో, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు, పాల్గొన్నారు.

35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

భూపాలపల్లి, ఆయుధం: అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటళ్ల పీడీఎస్ బియ్యాన్ని భూపాలపల్లి సీసీఎస్ పోలీసులు బుధవారం ఉదయం పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి పట్టణం సీఆర్ కాలనీకి చెందిన పావనపు రాజు, నీలగొండ రమేష్ టాటా ఎసీ వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారు. భూపాలపల్లి కలెక్టరేట్ సమీపంలో జాతీయ రహదారిపై సీసీఎస్ పోలీసులు వాహనాన్ని పట్టుకొని తనిఖీ చేశారు. వాహనంలో 35 క్వింటన్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి వాహనంతో పాటు అందులో ఉన్న ఇద్దరిని భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.

దేశంలో ఏడు రైలు మార్గాల

విస్తరణ: అశ్వినీ వైష్ణవ్

జాతీయం, ఆయుధం: దేశంలో రద్దీ ఎక్కువగా ఉండే ఏడు కీలక రైలు మార్గాల అభివృద్ధిపై కేంద్రం దృష్టి సారించింది. ఈ మార్గాలను నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. దీనికి సంబంధించి 'ఎక్స్' వేదికగా ఆయన వివరాలు వెల్లడించారు. భవిష్యత్తులో పెరగనున్న ప్యాసింజర్, సరకు రవాణా డిమాండ్‌ను నెరవేర్చేందుకు, తక్కువ ట్రాన్స్‌పోర్ట్ వ్యయం, పర్యావరణహితమైన రైల్వే వ్యవస్థ ఏర్పాటుకు ఈ విస్తరణ కీలకమని పేర్కొన్నారు.

''దిల్లీహావ్‌డా, హావ్‌డాచెన్నై, చెన్నైముంబయి, ముంబయిదిల్లీ, దిల్లీచెన్నై, ముంబయిహావ్‌డా, దిల్లీగువాహాటి.. ఈ ఏడు రైలు మార్గాలు హైడెన్సిటీ నెట్‌వర్క్‌లో భాగం. ఇవి 11 వేల కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. దేశ రైల్వే నెట్‌వర్క్‌లో వీటి వాటా 16 శాతంగానే ఉన్నప్పటికీ.. మొత్తం రైల్వే ట్రాఫిక్‌లో 41 శాతం రాకపోకలు ఈ మార్గాల్లోనే సాగుతున్నాయి. ఈ మార్గాల్లో ఇప్పటికే కొన్ని చోట్ల నాలుగు లైన్లు ఉన్నాయి. మొత్తం నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లుగా విస్తరించడం ద్వారా ప్రయాణికులు, సరకు రవాణా సామర్థ్యం పెంపు సాధ్యమవుతుంది'' అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

యాంటీ షిప్ క్రూజ్ క్షిపణిని పరీక్షించిన చైనా

జాతీయ, ఆయుధం: శత్రు రాడార్లకు చిక్కకుండా నౌకలను ధ్వంసం చేయగల సరికొత్త యాంటీ షిప్ క్రూజ్ క్షిపణిని చైనా విజయవంతంగా పరీక్షించింది. నల్లటి పూతతో రూపొందించిన ఈ క్షిపణి.. చైనా నౌకాదళంలోని 'వైజే18ఏ'కు కొత్త రూపాంతరమని నిపుణులు గుర్తించారు. సముద్రంలో యుద్ధనౌక నుంచి వర్టికల్ లాంచ్ ప్యాడ్ ద్వారా ఈ ప్రయోగం జరిగినట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' వెల్లడించింది. దీనికి సంబంధించిన దృశ్యాలను చైనా ప్రభుత్వ అధికారిక బ్రాడ్‌కాస్టర్ 'సీసీటీవీ' విడుదల చేసింది. వాతావరణం అనుకూలించని సంక్లిష్ట పరిస్థితుల్లో దీని పనితీరును పరీక్షించినట్లు చైనా సైన్యం పేర్కొంది. ఈ క్షిపణికి ఉన్న ప్రత్యేక నల్లటి రంగు, శత్రువుల రాడార్ల నుంచి వచ్చే సిగ్నల్స్‌ను తనలోనే దాచేసుకుంటుంది. దీంతో శత్రు రక్షణ వ్యవస్థలకు దీనిని ముందుగానే గుర్తించడం కష్టమవుతుంది. ఈ నల్లటి రంగు దృశ్యపరంగానూ మభ్యపెట్టడానికి ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రయోగం తొలిదశలో గంటకు 966 కి.మీ. వేగంతో వెళ్లే ఈ క్షిపణి, లక్ష్యానికి చేరువలో ఒక్కసారిగా 'మాక్3' (ధ్వని కంటే మూడు రెట్లు) వేగాన్ని పుంజుకుంటుంది. అసాధారణ స్టెల్త్ సామర్థ్యం, వేగం కలయికతో శత్రువుల రక్షణ కవచాలను ఛేదించి యుద్ధనౌకలను క్షణాల్లో ముంచేయగలదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మహిళా సంఘాలే మాదకద్రవ్య రహిత

సమాజానికి 'సంఘమిత్రలు'

- మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి మహిళ భాగస్వామి కావాలి
- 112కు సమాచారం ఇవ్వండి.. యువత భవిష్యత్తును కాపాడండి
- వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత
- జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, ఆయుధం: మాదకద్రవ్యాల నిర్మూలనలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి మహిళ తన కుటుంబంతో పాటు గ్రామాలను, పట్టణాలను కూడా మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడే "సంఘమిత్ర"గా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత పిలుపునిచ్చారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు "సంఘమిత్ర – మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు"ను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాయని, గర్భిణీలకు పోషకాహారం అందించడం నుంచి చిన్నారులకు మధ్యాహ్న భోజనం, అక్షరాస్యత, కుటుంబ సంక్షేమం, సామాజిక ఆడిట్ వంటి అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పనిచేస్తున్నారన్నారు. జనగామ జిల్లాలో మహిళల చైతన్యం ప్రత్యేకమని పేర్కొంటూ, ఆ చైతన్యాన్ని సమాజ భద్రత కోసం వినియోగించాలని కోరారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 26 లక్షల జనాభాకు కేవలం 3 వేల మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని, అందువల్ల మహిళా సంఘాల సహకారం అత్యంత అవసరమని వివరించారు.

పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ వ్యసనం అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండా ఇప్పుడే సమష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. యువతే రాష్ట్ర భవిష్యత్తు అని, వారిని కాపాడటం ప్రతి కుటుంబం, ప్రతి మహిళా సంఘం బాధ్యత అని స్పష్టం చేశారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావం వెంటనే కనిపించకపోయినా కొంతకాలానికి మెదడు, నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని నేరస్తులుగా చూడడం సరికాదని, వారికి చికిత్స అందించి, తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు.

మహిళా సంఘాలు సామాజిక మార్పుకు బలమైన వేదికలుగా ఉన్నాయని, పోలీస్ శాఖలో ఉన్న పరిమిత సిబ్బందితో పోలిస్తే మహిళా సంఘాల ద్వారా లక్షలాది మందికి అవగాహన కల్పించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళా సంఘ సమావేశంలో డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలపై తప్పనిసరిగా చర్చించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైనట్లు తెలిసినా, గంజాయి విక్రయాలు, రవాణా (లేదా) వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే 112కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు అవసరమైతే బహుమతులు కూడా అందజేస్తామని వెల్లడించారు.

పాఠశాల నిర్వహణ కమిటీల్లో ఉన్న మహిళా సభ్యులు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి (లేదా) ఇతర తరగతుల విద్యార్థులు అకస్మాత్తుగా పాఠశాలకు రాకపోవడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం, అనుమానాస్పదంగా ప్రవర్తించడం వంటి అంశాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

సంఘమిత్ర కార్యక్రమం ఒకరోజు కార్యక్రమంతో ముగిసేది కాదని, ఇకపై మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యల సమావేశాల్లో పోలీసు అధికారులు క్రమం తప్పకుండా పాల్గొని, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన సీపీ

హనుమకొండ, ఆయుధం: హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ పేరు హాస్టల్ యజమానులను మోసం చేస్తూ లక్షల్లో సొమ్మును కాజేసిన నిందితుడని పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ శివ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు కానిస్టేబుళ్ళు కిరణ్ కుమార్, రమణకుమార్, రవి, మహిళా కానిస్టేబుల్ కారుణ్య, హోం గార్డ్ రవిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపిఎస్ సీపీ కార్యాలయంలో అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, హన్మకొండ కొండ ఏసీపీ నర్సింహారావు పాల్గొన్నారు.

నేపాల్‌లో ప్రకృతి విలయం

- భూకంపం, భారీ కొండచరియలు..

నేపాల్ ప్రధానికి మోదీ ఫోన్

జాతీయం, ఆయుధం: నేపాల్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ప్రకృతి ప్రకోపానికి రసువా జిల్లాలో భోటెకోశీ నది ఉగ్రరూపం దాల్చడంతో భారతీయులు సహా వందలాది మంది గల్లంతయ్యారు. అనేక భవనాలు, వాహనాలు కొట్టుకుపోయాయి. బురదలో అనేక మంది కూరుకుపోయినట్లు అంచనా వేస్తున్నారు. అయితే, భూకంపం ఆపై కొండచరియలు విరిగిపడటంతోనే భోటెకోశీ నది ప్రళయానికి కారణమని నేపాల్ విదేశాంగ శాఖ వెల్లడించింది.

''బుధవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో భూకంపం వచ్చింది. దాని కారణంగా భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. నది ప్రవాహానికి అడ్డుపడడం ఆకస్మిక వరదలకు కారణమైనట్లు తెలుస్తోంది'' అని విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ పేర్కొన్నారు. రెస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టామని, పొరుగు దేశాల సహకారం తీసుకుంటున్నామని అన్నారు.

వరదల కారణంగా ప్రాణనష్టం సంభవించడంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. మానవతాసాయం అందించడంతో పాటు రెస్క్యూ ఆపరేషన్‌లో తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆపద కాలంలో నేపాల్‌కు యావత్ భారత ప్రజలు తోడుగా ఉంటారని భరోసా ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు ఆపన్న హస్తం అందించేందుకు భారత్ ఏర్పాట్లు మొదలుపెట్టింది. వాయుసేన విమానాల ద్వారా సహాయక సామగ్రి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నిత్యావసర సరుకులు, ఔషధాలు పంపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను తరలించే యోచనలో ఉన్నట్లు సమాచారం.

సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్

- అప్రమత్తంగా ఉండాలి
- సీపీ సజ్జనర్

హైదరాబాద్, ఆయుధం: నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజినీరింగ్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. ''బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని క్లెయిమ్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు.

ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్ www.ceir.gov.inలో మొబైల్ IMEI నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి'' అని సీపీ సూచించారు.

రష్యన్ సీక్రెట్ సర్వీసెస్‌తో అమెరికా నిఘా చీఫ్ భేటీ



జాతీయం, ఆయుధం: మాస్కోలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. రహస్య దౌత్య పర్యటనపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ స్పందించింది. ఆయన అధ్యక్షుడు పుతిన్ ను కలవలేదని.. రష్యన్ సీక్రెట్ సర్వీసెస్‌తో సంప్రదింపులు జరిపారని పేర్కొంది. వీటి గురించి పుతిన్‌కు తాము వివరించామని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. అయితే ఏ విషయం గురించి చర్చించారో మాత్రం వెల్లడించలేదు. దాదాపు 8 గంటల పాటు సీఐఏ చీఫ్ మాస్కోలో ఉన్నట్లు విమానాల ట్రాకింగ్ డేటా తెలిపింది. 2022లో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా ను సందర్శించిన అత్యున్నత స్థాయి అమెరికా అధికారులలో జాన్ రాట్‌క్లిఫ్ ఒకరు. కీవ్‌పై మాస్కో దాడులు తీవ్రతరం అవుతున్న తరుణంలో ఈ రహస్య ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా.. సీఐఏ అధిపతులు ఇలా రష్యాలో దౌత్య పర్యటనలు చేపట్టడం తొలిసారి కాదు. బైడెన్ హయాంలో 2021 నవంబరులో నాటి సీఐఏ చీఫ్ విలియం బర్న్స్ మాస్కోలో పర్యటించారు. ఉక్రెయిన్ (Ukraine)పై యుద్ధానికి రష్యా సన్నాహాలు చేస్తోన్న సయమంలో ఆ పర్యటన చోటుచేసుకుంది. ఉక్రెయిన్‌పై యుద్ధం జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన పుతిన్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ మాస్కో.. 2022 ఫిబ్రవరిలో కీవ్‌పై సైనిక చర్య ప్రారంభించింది

బీసీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి దరఖాస్తులు

- సెప్టెంబర్ 13లోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్,

ములుగు, ఆయుధం: వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కుట్టు మిషన్లను అందించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన బీసీ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు సెప్టెంబర్ 13 చివరి తేదీ అని, గడువు ముగిసిన అనంతరం వచ్చిన దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కుట్టు మిషన్ ద్వారా స్వయం ఉపాధి పొందాలని బి.రామ్మోహన్ కోరారు.

అర్హులు చేయూతకు దరఖాస్తు చేసుకోండి

- చేయూత పెన్షన్లపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం
- బహుభాషల్లో ఆడియో, వీడియోలు, పాటల రూపంలో ప్రచారం

హైదరాబాద్, ఆయుధం: తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రభుత్వం వెల్లడించింది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేలా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. సామాజిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్లు అర్హులైన వర్గాలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయి. అర్హత ఉన్నప్పటికీ సమాచారం లేకపోవడం లేదా దరఖాస్తు చేసుకోకపోవడం వల్ల ఏ ఒక్కరూ ఈ పథకం ప్రయోజనానికి దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో చేయూత పెన్షన్లపై అవగాహన కల్పించేలా తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఆడియోలు, వీడియోలు, పాటలను రూపొందించి విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ అర్హులైన వారందరికీ సమాచారం చేరేలా మీడియా, సామాజిక మాధ్యమాలు, స్థానిక ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సెర్ప్ కోరింది. దరఖాస్తు గడువు ఈ నెల 31వ తేదీతో ముగియనున్నందున అర్హత ఉన్న వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అర్హత ఉన్న ఒక్క వ్యక్తి కూడా దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోకుండా ప్రజలు, మీడియా, సామాజిక మాధ్యమాల సహకారంతో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.

కాంగ్రెస్ పెద్ద కబ్జాకోరు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని విమర్శించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్షంపై కాదు.. ప్రజలపై సెక్షన్ 22ఏ బాంబు వేశాడని హరీశ్‌రావు అన్నారు. రియల్ ఎస్టేట్ తెలుసు కనుకనే ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని తెలిపారు. మీకు కబ్జాలు తెలుసు.. మాకు పోరాటాలు తెలుసని పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూములను బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదవపెట్టిందు అని తెలిపారు. బ్రోకర్లకు రూ.700 కోట్లు లంచం ఇచ్చి రూ.15వేల కోట్ల అప్పు తెచ్చిందని పేర్కొన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో 200, ఉర్దూ యూనివర్సిటీలో 50 ఎకరాలు లాక్కున్నాడని అన్నారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695